International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.5, Issue-2, February, 2018
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

డా॥ మామిడి లింగయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు విభాగము.
ఇ.నెం. 55-2-430, సత్యసాయి కాలనీ.
విద్యారణ్యపురి. హన్మకొండ.
వరంగల్ - 506 009
సెల్ : 9949107318

# గురజాడ స్త్రీల కథల్లో వస్తువైవిధ్యము

ఆధునిక కళా రూపం కథ పాశ్చాత్య సాహిత్య ప్రేరణతో మన దేశ భాషల్లో వికాసం చెందిన సాహిత్య ప్రక్రియ. భారతీయ భాషల్లో ఈ ప్రక్రియా రచన మొదలైనప్పుడు ప్రారంభంలో ఇంగ్లీషు Short Story అన్న పదానికి ఆయా భాషల్లో పేరు విషయమై చర్చ జరిగింది. కాలక్రమేణ ఆయా భాషల్లో దాని పేరు స్థిరపడ్డది.

చిన్నకథ, ఖండకథ, చిరుకథ, నవలిక, కథ, గోల్పి, గోప్పా, కథానిక, 'స్ఫుటగోష్టి, ఇలా మన భారతీయ భాషల్లో Short Story ప్రక్రియకు పేరు పెట్టే ప్రయత్నం జరిగింది. మన తెలుగునూ 'కథానిక' అన్న పేరును స్థిరపరచాలనీ, కథవేరు, కాథానిక వేరు అంటూ ఈనాటికి ప్రయత్నం జరుగుతున్నప్పటికి "కథ"గానే పేరు స్థిరపడింది. జనంనోటికి ఎక్కింది. కథలు, గోపి చందు కథలు, పద్యరాజు కథలు, తిలక్ కథలు ఇలా మనం ఆయా కథకుల పుస్తకాలను అచ్చు వేసుకుంటున్నాం. "కథ" అన్న దాతువుకు చెప్పడం అని అర్థం.

చెప్పేది కథ అని ఇంగ్లీషులో అంటారు. రాసిన కథ అయినా అదిచెప్పే కథ. అందుకు ఒడియాలో గోప్పా, బెంగాలిలో గొల్ప, తెలుగులో కథ, హిందిలో కహాని అన్న పేర్లు వచ్చాయి. కథ చెప్పేవాడు గొల్పికో 'కథకుడ' కహానీకార్ అయ్యాడు.

ఈ ఆధునిక కథా ప్రక్రియ మన భారతీయ భాషలో ఇంచుమించు ఒకే కాలంలో ప్రారంభం అయ్యింది. 1870 సంవత్సరంలో సరసయ్యద్ అహ్మద్ రాసిన ఊర్దు కథ 'సజరాహువా" జమానాలో మొదలు పెట్టి 1915లో చంద్రదరశర్మ గులేరీ రాసిన హిందీ కథ 'ఉస్నేనే కహ్థా' తొలి తెలుగు ఆధునిక కథకు గురజాడ వారి 'దిద్దుబాటు' ఆయనే తెలుగు కథా జనకుడు ఆ కథా 1910 ఆంధ్రభారతీలో అచ్చయింది. ఆ కథలో ఆధునిక తలుపులు బార్లా తెరుచుకున్నాయి.

**దిద్దుబాటు:**

కమలిని ఒక సాధారణ గృహిణి. ఆమె భర్త గోపాల్రావు పెద్దమనిషిగా వ్యవహరించబడుతుంటాడు. అతను చెడు తిరుగుళ్ళకి అలవాటు పడి చాలా పొద్దుపోయిన తరువాత ఇంటికి తిరిగి వాస్తడు. వచ్చిన భార్య ఇంట్లో ఉ ఒడకపోవడాన్ని గమనించి పశ్చాతాపంతో కుమిలి పోతాడు. అంతలోనే భార్య ఏమయిందోననే కంగారులో ఇంట్లోని సేవకున్ని భార్య వద్దకు రాయభారం పంపే ప్రయత్నంలో ఉండగా, భర్తకు బుద్ధి చెప్పాలనుకోని, అంతసేపూ నాటకమాడిన ఆ ఇల్లాలు మంచ కింద నుండి మధురంగా నవ్వుతుంది. ఈ కథలోని స్త్రీ పాత్ర కమలిని ఒక్కటే కాని అజ్ఞాతంగా సానిదాని పాత్ర కూడ కనిపిస్తుంది.

కమలిని స్త్రీలందరి లాగా భర్తే దైవమని, భర్త ఎన్ని తప్పులు చేసినా క్షమించాలనుకునే తత్త్వం గల స్త్రీ కాదు. అలా అని భర్త చెడు తిరుగుళ్లు తిరుగుతున్నాడని పూర్తిగా ఆయనలో తెగతెంపులు చేసుకోవాలనుకునే స్త్రీ కూడా కాదు. ఆమెకు బుద్ధి ఆలోచన ఉన్నాయి.  ఆమె తన బుద్ధిబలంతో ఎలాంటి పనినైనా సాధించగల ననుకునే మనస్తత్వం కలిగిన స్త్రీ. తను ఆడే నాటకం వల్ల భర్త మారతాడనే నమ్మకం ఆత్మవిశ్వాసం మెండుగా ఉన్న స్త్రీ కమలిని.

**మీ పేరేమిటి:**

దేవుడు చూసిన మనుషుల్లారా, మనుషులు చేసి దేవుళ్ళారా "మీ పేరేమిటి" అనే కథ, బౌద్ధ, శైవమతాల మధ్యగల మీద కలహాలను మతంలోని మూఢ నమ్మకాలను దొంగ మత వాదులను గురించి ఈ కథ చక్కగా వివరిస్తుంది. మనవాళ్లయ్య వైష్ణవ ప్రతినిధి. గురధాళ్వారు అవతారమని ప్రతిది జంగం శరభయ్య శైవమతస్థుడు. వృషభావతారిగా ప్రతీతి. ఈ రెండు మతాలకు కలహాలు ఎప్పట్నుంచో ఉన్నాయి. వైష్ణవులకు రంగనాథాచారి ధర్మకర్త. ఆయన కోడుకు కృష్ణమూర్తి. అంత ప్రయోజకుడు కాడు. కొండలు నాంచారమ్మ ఆ ఊరి లక్షాధికారి సారథినాయుడు అతని భావమరిది రామనాయుడు గ్రామ మునసబు గ్రామాధికారులు ఏ మతం వైపు మొగ్గతే ఆ మతం ప్రభావం జోరుగా సాగుతుంది.

ఒకసారి దక్షిణ దేశం నుంచి ఒక అయ్యవార్లంగారు వచ్చి సారథి నాయుడికి మరికొందరు నాయుళ్ళకి వైష్ణవం ఇటుంచి పోతాడు. ఇదంతా చూసి శరభయ్యకు కంట్లో కారం కొట్టినట్టై హైదరాబాద్ నుండి శివాచార్లను పిలిపించి అట్టహాసం చేయించాడు. దీనితో ఊరి నాయళ్ళంతా శైవంలోకి జారుకున్నారు. కానీ ప్రధాన వ్యక్తి పారథినాయుడుని మార్చడానికి శైవులంత ఆయనను ఆహ్వానించారు. సారథి నాయుడు శివాచార్ల గుండం దగ్గరి పోకుండా ఉండాలని మన వాళ్ళయ్య ఆలోచిస్తుండగా రామానుజయ్య మనవాళ్లుయ్యను రాగిద్వజం పట్టుకొని నాలా ఇరం పఠిస్తూ గుండంతోకుమన్నాడు. గుండం ఎలా తోక్కాలా అని భయపడుతున్న మన వాళ్లయ్యకు ఉత్సవ విగ్రహం పట్టుకుని మాత్రమే గుండంతోక్కాలని ఎవరో అనన మాట చెవినబడింది. ఇదే అదనను కొన్ని నిద్రపోతున్న రంగనాధాచారిని లేపి ఉత్సవ విగ్రహం ఇమ్మంటాడు. ఉత్సవ విగ్రహం శూద్రులు మూట్టరాదు అన్న రంగనాథాచారి మాట వినగానే గండం గట్టెకిందని సంబరపడతాడు మన వాళ్లయ్య

అందరూ కలిసి రంగనాధచారినే గుండం తొక్కమంటారు. అతని కొడుకుకైన కృష్ణమాచారి చేత తొక్కించాలనీ కొందరు తండ్రి చేత తొక్కించాలనీ కొందరు తర్జన భర్జనలో ఉండగా ప్రవేశించింది. నాంచారమ్మ సురకత్తి చేత పట్టుకొని వచ్చి నిలిచి అక్కడున్న పెద్దలందర్ని బెదిరించి వారిలోని మూఢ విశ్వాసాలను దుయ్యబట్టి నిజాయితీగల భక్తి ఉంటే ఏమతమైన ఒక్కటే నని సాయెబుచేత గుండం గుండం తొక్కించి మత సమైక్యతను నిరూపిస్తుంది.

ఈ కథలో ఏకైక స్త్రీ పాత్ర నాంచారమ్మ. ధైర్యంగా మాట్లాడగలిగిన ఎకైక వ్యక్తి నాంచారమ్మ రెండు మతాల మధ్య కలహాన్ని రేపేవారు కొందరైతే. దాన్ని చూసి వినోదంలా తిలకించే వారు మరికొందరు. ఏది జరిగినా వారికి ఎదురుగా మాట్లాడలేని అసహాయులు కొందరు ఇన్ని రకాల మనుషుల మధ్య ఉండి కూడ ధైర్యంగా మట్లాడగలిగింది నాంచారమ్మ

**మెట్టిల్డా** : మెటిల్డా అతిసౌందర్యవతి. యవ్వనంలో ఉంది ఆమే భర్త ముసలిపులి వీరి ఇంటి పక్కన రామారవు అనే యువకుడు వృక్షశాస్త్ర విద్యార్థి నివసిస్తు కనబడడం అనే భయంకరమైన అనుభవం కలిగిందట. అంటే ఈ సంఘటనే ముసలిపులిపాత్రకు మూలం అని చెప్పవచ్చు.

ఈ కథలోని ప్రధాన స్త్రీ పాత్ర. మెటిల్డా భర్త కొట్టినా తిట్టినా భర్తే దైవమని నమ్ముతూ అతని దగ్గరే పడి ఉండే స్త్రీ. ఎంతో మంది దయనీయమైన స్త్రీ పాత్రలకు ప్రతినిది మెటిల్లాడ. స్త్రీలలో ఉండే అమాయకత్వం మెట్టిల్డాలో కనిపిస్తుంది. భర్త అంటే భయభక్తులుండడమే కాక సంప్రదాయం నరనరాన జీర్ణించుకపోయి సంప్రదాయానికి వ్యతిరేకంగా ఏం చేస్తే ఏ ఆపద ముంచుకోస్తుందో అన్న బయం కూడ తమలో కనిపిస్తుంది. ఆ భయంతోనే తన కుటుంబం జోలికి తన జోలికి రావద్దని ప్రాధేయపడుతూ ఆ యువకుడికి ఉత్తరం రాస్తుంది.

ఆ కాంలో పరపురుషుడికి ఉత్తరం రాయడంనేరంగా పరిగణించబడే విషయమే అయినా, తన కుటుంబం గౌరవం కోసం పాటుపడే గృహిణి మనస్తత్వం బహిర్గతమవుతుంది.

ఈ కథ ద్వారా వివాహ వ్యవస్థలోని లోటుపాట్లను చిత్రించారు. గురజాడ ముసలి వారితో పెళ్ళి జరగడం పురుష నైజం నిమిత పరిశీలన వివాహ బంధంలో కట్టివేయబడిన స్త్రీల దయనీయ పరిస్థితి మొదలైన విషయాలను తాను ఎన్నుకున్న పాత్రల ద్వారా తెలియజేసి సమాజంపై బలమైన ముద్ర వేయడమే రచయిత ఉద్దేశ్యం.

కుమార్తెలను కన్నతల్లిదండ్రులు వారి పిల్లలలకు వివాహం చేసి పంపడమే వారి ధ్యేమనుకుంటారు. కానీ ఆ తరువాత స్త్రీల పరిస్థితేమిటి అన్న ఆలోచన వారికుండదు.

భర్తలలో రాజీపడుతూ బతికే మెట్టిల్లాలాంటి వృత్తాంతాలు గుండెల్ని కరిగింపచేసి కొంత మందిలోనైన స్పందనను తీసుకురాగలిగితే గురజాడ ఆశయం నెరవేరినట్టే అనుకోవచ్చు.

ఈ కథలో చివరి వాక్యం సందేహాలకు తావిస్తూ ముగుస్తుంది. “నువ్వెళ్లిపో అనే మాట ఈ సందేహానికి కారణం. ఎవరిని వెళ్లిపోమ్మ నాడో ఎక్కడకి వెళ్లిపోమ్మన్నాడో, అనే అనుమానం రాకమానదు. అయితే అప్పటి వరకు కథలో ఉన్న పాత్రల స్వభావాలను పరిశీలిస్తే అప్పటి వరకు నిలబడి ఉన్న మెట్టిల్లానే వెళ్లిమన్నట్లు సులభంగా అర్థమవుతుంది.

ముసలిపులి యువకుని ఇంటికి పిలిచి, భార్య చేత కాఫీ ఇప్పించి ఇక నువ్వెలిపో అంటాడు. ఆ యువకుడ మాట్లాడుతున్నప్పుడు వారిలో కలిసి టి తాగమంటాడు కూర్చోమంటాడు. కాని ఆమె భయపడుతూనే ఉంటుంది. కనీసం భర్త ఎదుట కూర్చునే స్వేచ్ఛకూడ లేదు.

మెట్టిల్లాడ ప్రవర్తనను బట్టి ముసలిపులి మనస్తత్వాన్ని అంచనా వేయవచ్చు. ముసలి వాడి మాటలకు కూడ పెదవులు నుంచి వచ్చినవే కానీ, హృదయం నుంచి వచ్చినవి కావు. అతనిలో కాపురం చేస్తూ ఉండడం వల్ల అతని మనస్తత్వాన్ని తెలిసిన మనిషి కనుక అతని మాటలలోని అంతరార్థాన్ని తెలుసుకొని మెటిల్డా లోపలికి వెళ్లిపోయింది. ఆమె తనకు స్వేచ్ఛ కావాలని ఆలోచించే మనిషి కూడ కాదు. ఈ విధంగా ఒక స్త్రీని పూర్తిగా లోబడి ఉంచుకునేలా చేసే పురుష నైజంపై కట్టుబాట్ల పేరుతో మాట్లాడే స్వేచ్ఛ కూడలేని స్త్రీల పరిస్థితులపై అలాంటి స్త్రీలను తయారు చేస్తున్న ఈ సమాచారంపై ఓ విసురు విసిరారు గురుజాడ.

**సంస్కర్త హృదయం కథ :**

రంగనాథయ్యరు ఒక కాలేజి ప్రొఫెసర్. సంస్కర్త మనుషులకు భౌతిక వాంఛలుంటాయనే విషయాన్నే నమ్మడు. సిద్ధాంత పఠనమే తప్పు. భౌతిక జీవిత పరిస్థితుల గురించి జీవన సంఘర్షణ గురించి ఏమి తెలియదు. ఇతను వేశ్యా వ్యతిరేకోద్యమానికి నాయకుడు. ఇతడు ప్రకృతి సౌందర్యారాధకుడు. ఒకనాడు స్వర్ణరేఖా నది తీరాన సరళ అనే అమ్మాయిని చూసాడు. ఆమెను చూసినప్పటి నుండి అతని మనసు మనసులో లేదు. సరళ వేశ్య అని తెలియగానే వీరిలో కూడ ఇంత అందముంటుందా అనుకుని కాని వెంటనే అతనిలోని పురుషుడు మేల్కొని సరళ సునాయాసంగా లభిస్తే అనే కోరిక జనిస్తుంది.

సరళ వేశ్యకాని మేధావుల్ని తన బుద్ధి బలంతో బోల్తా కొట్టించగల ప్రజ్ఞావంతురాలు. సంస్కరణ అంటే ఏమిటో సంస్కర్తకే నిర్వచనం చెప్పిన పండితురాలు.

రంగనాథయ్యరు సరళను సంస్కరించాలనుకొని విశ్వనాథశాస్త్రికి ఏభైరూపాయలు ఇచ్చి ఆమెకు పురాణ పాఠాలు చెప్పడానికి నియమిస్తాడు. ఒకరోజు సాయంత్రం సరళ చెల్లెలు సరళ, వారి ఇంటికి ఆహ్వానిస్తూ సరళ రాసిన ఉత్తరం తెచ్చి ప్రొఫెసరుకిస్తుంది. పోవాలావద్ద అని తర్జనభర్జనలు పడి సరళ ఇంటికి పోవడానికే నిశ్చయించుకుంటాడు. కానీ ఎవరూ చూడకుండా చీకటి సమయంలో వెళతాడు. కాని ఇంతలో ప్రొఫెసర్ తాను వచ్చిన పని మరచిపోయి ఒక్కర్ని లెవనెత్తబోయి తానే కింద పడేట్టుగా సరళను సంస్కరించి చట్టానికి వచ్చి తానే సరళ వల్లోపడి సరలను కూడ బాధపెట్టి మోసం జరిగిందంటూ వెళ్ళిపోతాడు. చివరికి కాలేజీలో కూడ ఇమడలేక రాజీనామా చేసి ఎక్కడికో వెళ్ళిపోతాడు. ఆయనను ఆయనే సరిగా అర్థం చేసుకోలేక పోతాడు.

ఈ కథలో ప్రధాన స్త్రీ పాత్ర సరళ. సరళ చెల్లెలు తరళ కూడ ఒక్కసారిగా కనబడుతుంది. సరళకు తల్లి ఉన్నట్టు మాటలు ద్వారానే తెలుస్తుంది.

డబ్బు తీసుకొని తనను సంస్కరిచడానికి వచ్చిన విశ్వనాథశాస్త్రిని ప్రశ్నల పరంపరలో ముప్పు తిప్పలుపెట్టి మూడు చెరువుల నీరు తాగించింది. ఆమెలో తెలివి, బుద్ధిజ్ఞానం అని సమానంగా ఉన్నాయి. సానివాళ్ళను వాళ్ళేదో తప్పు చేసరాన్నట్టుగా హేళనగా చూసే సమాజంలోని వ్యక్తులను గుక్క తిప్పకొకుండా చేయగల విద్యావంతురాలు. పండితుడైన విశ్వనాథశాస్త్రీనే చంద్ర వంశపు నెత్తురు సానివాల్లదే కదుటండి అని నోరు మూయించింది పురాణాలను పఠించడమే కాక వాటిని నిశిత పరిశీలనచేయగల మేధావి సరళ. తాను వృత్తిరిత్యా వైశ్య అయినా తన వృత్తిమీద తనకున్న వ్యతిరేకతను రెండు మూడు మాటలో బహిర్గత పరచింది. మమ్ముల్ని మనషులుగా గుర్తించి మాట్లాడే వాళ్లే లేరు అనే మాటలు పాఠకుల్లో సున్నితమైన కరుణరస భావనను స్పందింపచేస్తుంది. “నువ్వు వెళ్లేందుకు చేసుకోకూడదు. అన్న ప్రొఫెసరు మాటలు విని సమాజం గురించి లోకం గురించి తెలియని ప్రొఫెసరు అజ్ఞానానికి నవ్వుకుంది. ఇక్కడ మదురవాణి సౌజన్యరావుల సంభాషణను గుర్తుకు తెస్తుంది. వైశ్యాగా ముద్రపడిన స్త్రీకి పెళ్ళికావడం ఎంత కష్టం ఎంతగా ఆలోచించవలసిన విషయంకాని అదేమీ లేకుండా అంతసులభంగా ఆ మాటలను అనగలిగిన సంస్కర్త ప్రొఫెసర్ ఆయన ఖంగుతినేటట్లుగా “మరి మీరు పెళ్లి చేసుకుంటారా” అని అడిగింది ఆ మాటకు సమాధానం లేదు సంస్కర్త వద్ద సమాధానమే లేదు.

గురజాడ ఈ కథ ద్వారా సంస్కర్తలు మీద దాడి చేసారు. సిద్ధాంతంతో పాటు జీవిత సంఘర్షణ అవసరమనే విషయాన్ని నొక్కి చెప్తాడు. వేశ్య వృత్తిలో నున్న స్త్రీలందరూ తమను ఎవరైనా ఈ వృత్తి నుంచి కాపాడుగలుగుతారనే నమ్మకంతో బతుకుతారని కాని నిజంగా వారికి న్యాయం చేకూర్చే వారెవరు వివాహ వ్యవస్థలోని లోటు పాట్లను గురించి కూడ సరళ మాటల ద్వారా చెప్పిస్తారు. పెళ్ళి చేసుకోని ఒక్కరికే బానిస నవ్వాలా అని సరళ సంస్కర్తను అడుగుతుంది. ఈ విధంగా ఒక వేశ్య సరళ మనకు కనిపించినా అంతర్లీనంగా సున్నిత హృదయంలో స్పందించే స్త్రీ. అందుకే తనకూ అనుభూతులుంటాయనే నిజాన్ని సంస్కర్తలకు తెలియచెప్పుతుంది.

**ముగింపు :**

ఈ కథల్లో ఒక క్రమ పరిణామాన్ని ఆలోచిస్తే మొట్టమొదట పేరులో ఎంత ఆధునికత ఉన్నా ఏమాత్రం చైతన్యంలేక భర్త దుర్మార్గాన్ని మౌనంగా భరించే మెటిల్డా, ఆ తరువాత భర్త దుర్మార్గుడు కాకున్న, భర్త చేదు మార్గంలో తిరుగుతుంటూ, సున్నితంగా సామరస్య ధోరణితో తన సమస్యను పరిష్కరించుకున్న కమలిని, కుటుంబ పరిదిలోనేతన వ్యక్తిత్వాన్ని తాను నిలుపుకున్న కమలిని, ఎంతో సాంప్రదాయ కుటుంబమైనా, అవసరమైనప్పుడు తన కుటుంబాన్నే కాదు బయటికొచ్చి గ్రామ ప్రజలు కూడ తన మానవత్వంతో ప్రభావితం చేయగలిగిన నాంచారమ్మ

సంస్కర్తలనే ముసుగు వేసుకుని సమాజాన్ని ఏ మాత్రం సంస్కరిస్తున్నారో, తన తెలివి తేటలతో మాట చాకచక్యంతో బహిర్గ పరచిన సరళ మనకు కనిపిస్తుంది. గురజాడ తీర్చిన మెటిల్డా, కమలిని, నాంచారమ్మ, సరళలను క్రమ పరిణామ దృష్టితో పరిశీలిస్తే ఒకరికంటే మరొకరితో కొంత చైతన్యం, ఎదుగుదల కనిపిస్తాయి. అంటే స్త్రీలలో చైతన్యం వచ్చే క్రమాన్ని కూడ గురజాడ తన నాలుగు పాత్రల ద్వారానే చాల స్పష్టంగా బలంగా చెప్పారని అర్థమవుతుంది.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. వెలుగుజాడ : పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్
2. తొలితరం తెలుగు కథా రచయితలు స్త్రీల సమస్యల చిత్రణ – డా॥ ఎన్. రజని

**డా॥ మామిడి లింగయ్య**
అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు విభాగము,
ఇ.నెం. 55-2-430, సత్యసాయి కాలని,
విద్యారణ్యపురి, హన్మకొండ,
వరంగల్ – 506 009
సెల్ : 9949107318